

మధురానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని వద్ద పూజలు చేసిన కార్పొరేటర్ దేదీప్య – వెంగళరావునగర్



వెంగళరావునగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి పి.వి.రవిశేఖర్‌రెడ్డి – వెంగళరావునగర్



హైదర్‌గూడ వినాయకుడి పూజల్లో ఏసీపీ శ్రీనివాస్



మైలార్‌దేవ్‌పల్లి : మండపంలోని గణనాథుడి పూజల్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ – జూబ్లీహిల్స్



వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి – జూబ్లీహిల్స్

# మహా గణపతిమ్ మనసాస్మరామి..



ఖైరతాబాద్: గణపతి మండపంలో పూజలు చేసిన కార్పొరేటర్ మన్నె కవిత, గోవర్ధన్‌రెడ్డి దంపతులు



గణపతిని దర్శించుకున్న జడ్జి వేణుగోపాల్ దంపతులు



బంజారాహిల్స్ శ్రీరామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుని పూజల్లో కాలనీ వాసులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 14 : బీఆర్‌ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, వేంకటేశ్వరకాలని కార్పొరేటర్ కవితారెడ్డి దంపతులు డివిజన్‌లోని పలు మండపాల వద్ద పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు.

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ మహాగణపతి వద్ద రెండు వేల మందికి ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైకోర్టు జడ్జి ఈవీ వేణుగోపాల్ దంపతులు హాజరై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

బండ్లగూడ : నందిముస్లాయిగూడ జయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశు ని వద్ద నిర్వహించిన పూజల్లో రాష్ట్ర కల్లుగీత కార్మిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ముద్దగోని భాస్కర్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మంగళారం గోవర్ధన్‌రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రసిడెండట్ ఎస్.మహేశ్ పాల్గొన్నారు.

అదేవిధంగా పద్మశ్రీహిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన మహాగణపతి నిర్వహించిన పూజల్లో కార్పొరేటర్ పద్మవతి పాపయ్యయాదవ్ పాల్గొన్నారు.

హైదర్‌షాకోట్ షోర్ట్ వ్యూ ఎడిఫిస్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ పాటలో శ్రీలతారెడ్డి రూ.55వేలకు లడ్డూను దక్కించుకున్నారు. రెండవ లడ్డూను బండ ప్రవీణ్‌కుమార్ రూ. 12,500లకు దక్కించుకున్నారు.

వెంగళరావునగర్ : మధురానగర్ లోని గణనాథుడి విగ్రహాలకు వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ పూజలు చేసి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.



పద్మశ్రీహిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన మహాగణపతి వద్ద పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పద్మవతి పాపయ్యయాదవ్ – బండ్లగూడ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కల్లుగీత కార్మిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ముద్దగోని భాస్కర్‌గౌడ్ – బండ్లగూడ



ఈ వేలం పాటలో లడ్డూను రూ.55వేలకు దక్కించుకున్న శ్రీలతారెడ్డి తదితరులు – బండ్లగూడ

జూబ్లీహిల్స్ : గణేశ్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరితో పాటు రహ్మత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

వినాయక్ నగర్, దుర్గా భవానినగర్, నవనిర్మాణ్ నగర్, ఇంద్రానగర్‌లలో ఏర్పాటుచేసిన వినాయకుడి పూజకు కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి, అన్నదానం ప్రారంభించారు.

మైలార్‌దేవ్‌పల్లి : అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ కాస్ట్రో, అత్తాపూర్ సీఐ రాంరెడ్డి, ఎస్సై శ్రీనివాస్, రామేశ్వర్‌రావు పూజలు నిర్వహించారు.

మైలార్‌దేవ్‌పల్లిలో ఏర్పాటు చేసిన గణనాథులకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

హిమాయత్‌నగర్ : నారాయణగూడలోని పలు వినాయక మండపాలను హిమాయత్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నేత జె.బాబూయాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు కృష్ణయాదవ్, బాబు, శ్యామ్, సుదర్శన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్ : కవ్వగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సిద్ధివినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు గణేశ్‌గుప్త, రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



వినాయకుడి పూజల్లో పాల్గొన్న వనం శ్రీరాంరెడ్డిని సన్మానిస్తున్న బోయ రమేశ్ – బండ్లగూడ



నారాయణగూడలోని గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న బాబూయాదవ్. – హిమాయత్‌నగర్



కవ్వగూడలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్‌లు గణేశ్‌గుప్త, రమేశ్‌యాదవ్ – శంషాబాద్ రూరల్

## ఎర్రకుంట సుందరీకరణకు చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి ఎర్రకుంట అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ, సెప్టెంబర్ 14 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎర్రకుంట సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి వివిధ కాలనీల వాసులతో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎర్రకుంటపై వెలసిన డబ్బాలను తొలగించడంతో పాటు కుంట సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**నాయకులలో విభేదాలు...**

బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి విషయమై కాంగ్రెస్ నాయకుల్లో విభేదాలు పొడసూపుతున్నాయి. అభివృద్ధి పనుల విషయంలో కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులు ఇప్పటికిప్పుడూ అభివృద్ధిపనులు జరిగితే నూనతంగా పార్టీలో చేరిన వారికి ప్రఖ్యాతి వస్తుందిని అభివృద్ధిని విస్మరిస్తుండగా నూతనంగా చేరిన వారు మాత్రం కాలనీ వాసులతో ఎమ్మెల్యేను కలిసి వెంటనే పనులను జరిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ పాత కొత్త నాయకులలో విభేదాలు అంతర్గంగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. అభివృద్ధి పనులు జరిగితే వారికి ఎక్కడ పేరు వస్తుందోనని పాత వారు మదనపడుతుండగా కొత్తగా చేరిన వారు మాత్రం అడుగు ముందుకేసి అభివృద్ధి పనులు జరిపించి ప్రజల మన్నలను పొందాలని చూస్తున్నారు. దీంతో విభేదాలు పొడచూపుతున్నాయని కార్యకర్తలు మదన పడుతున్నారు.

## శుభాకాంక్షలు



రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా నియమితులైన పోచారం శ్రీనివాస్‌రెడ్డిని శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ కలిశారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. – మైలార్‌దేవ్‌పల్లి




దశదిన కర్మ

మంచికి మారుపేరుగా మమ్మల్ని కంటిపాపలా కాపాడిన మా ఇలవేల్పు పుణ్యమూర్తి మా అమ్మగారు కీ॥శే॥ దుద్దాల కిష్టమ్మ గారు భౌతికంగా మా మధ్య లేకున్ననూ వారి మధుర స్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

కీ॥శే॥ దుద్దాల కిష్టమ్మ గారు
మరణం: 07.09.2024
భర్త: కీ॥శే॥ దుద్దాల కిష్టయ్య గారు

కొడుకులు-కోడళ్ళు:
రవీందర్ (Work Inspector, R&B Dept.) – లలిత,
రాజు (Namaste Telangana Rajendranagar Zonal Incharge) – అన్నపూర్ణ
రమేష్ కుమార్, MA, B.Ed., MCA, Teacher – మానస
కూతుళ్ళు - అల్లుళ్ళు:
ఇ. ఎల్లమ్మ (లక్ష్మి) - దేవేందర్, ఇ. సునీత - ఈశ్వర్
మనుమలు, మనుమరాళ్ళు,
కుటుంబ సభ్యులు - బంధుమిత్రులు

కార్యక్రమం: తేది: 15.09.2024 ఆదివారం మ॥ 1.05 ని॥లకు మా స్వగృహం ఖానాపూర్ గ్రామం, నార్సింగి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా నందు పెద్దకర్మ జరుగును.

SRI ANNAPURNA DIGITAL STUDIO & COLOUR LAB
GANDIPET ROAD - NARSINGI




రాజేంద్రనగర్, భవానికాలనీలోని బాల గణేశ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అసోసియేషన్ ప్రతినిధులు. – బండ్లగూడ

## నిమ్స్ ఆస్పత్రికి పది వీల్‌చైర్లు అందజేత



కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన పవన్ సాయి పుట్టిన రోజు సందర్భంగా శనివారం నిమ్స్ ఆస్పత్రికి పది వీల్‌చైర్లను అందజేశారు. నిమ్స్‌లో శనివారం డాక్టర్ లక్ష్మీబాస్కర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్‌కు అందజేశారు. నారాయణ, దుర్గాప్రసాద్, సాయినాథ్, నరేశ్‌రెడ్డి, రాజేశ్, శ్రీధర్, అరవింద్, ప్రవీణ్, కిరణ్, చరణగౌడ్, గణేశ్, ప్రదీప్, బన్నీ, మధు, ముఖేష్ పాల్గొన్నారు.

– బండ్లగూడ,సెప్టెంబర్ 13

## పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



గగన్‌పహాడ్ వద్ద గోదాం నుంచి లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో ఓ షెడ్డును అద్దెకు తీసుకొని రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేయడంతో పాటు షెడ్‌లో నిల్వ చేసినట్లు సమాచారంతో కిందిస్థాయి అధికారులు తనిఖీలు చేయగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఓ లారీలో 25 టన్నుల రేషన్ బియ్యం నింపి ఇతర ప్రదేశాలకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. గోదాంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రాథమిక విచారణ చేయగా మహ్మద్ నవాజ్, చౌదరి అనే ఇద్దరు వ్యక్తులు ఇక్కడ నిల్వ చేసి ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. మహ్మద్ నవాజ్, చౌదరితో పాటు షెడ్డు అద్దెకు ఇచ్చిన ఇమ్రాన్‌లపై ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ సీఐ బాలరాజు తెలిపారు.

## సత్యాగ్రహ దీక్షకు మద్దతు..

హిమాయత్‌నగర్,సెప్టెంబర్14: దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు శివ, నాయకురాలు వసుమతి యాదవ్ హెచ్‌సీయూలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు శనివారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్‌గౌడ్ సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓబీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరిగౌడ్, మల్లేశ్‌యాదవ్, భిక్షపతిగౌడ్, రాష్ట్ర కార్యదర్శి అజయ్‌పటేల్ పాల్గొన్నారు.






మద్దతు ప్రకటించి సత్యాగ్రహ దీక్షలో కూర్చున్న నరేందర్‌గౌడ్

## 'కేంద్ర విధానాలపై ఉద్యమాలు చేయాలి'

హిమాయత్‌నగర్, సెప్టెంబర్14: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపు నిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్‌ఎన్‌రెడ్డి భవన్‌లో వివిధ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసుఫ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నేత వెంకటేశ్, హెచ్‌ఎంఎస్ నాయకులు రెబ్బా రామారావు, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కె.బోస్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేత వి.నాగేశ్వరావు, బీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రాంబాబు మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని ఈనెల 23న జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళి



సీపీఎం పార్టీ జాతీయ నాయకుడు సీతారాం ఏచూరి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం శంషాబాద్ పట్టణంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు నీరటి మల్లేశ్, కేవై ప్రణయ్, పవన్‌కుమార్, మల్లేశ్, భానుచందర్ పాల్గొన్నారు.

– శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 14

## డాక్టర్ సూర్యనారాయణకు భారత సేవారత్న అవార్డు





అవార్డు అందుకుంటున్న డాక్టర్ కుర్రా సూర్యనారాయణ

వెంగళరావునగర్, సెప్టెంబర్ 14 : సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ చైర్మన్ డాక్టర్ కుర్రా సూర్యనారాయణకు భారత సేవారత్న అవార్డు లభించింది. సోమలరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంగళూరులో నిర్వహించిన నేషనల్‌బెస్ట్ సర్వీస్ అవార్డ్స్–2024లో భాగంగా హ్యూమన్ రైట్స్ విభాగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ కుర్రా సూర్యనారాయణకు భారతసేవారత్న అవార్డును సోమలరాజు ఫౌండేషన్ ప్రెసిడెంట్ శివరాజు,వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, కోఆర్డినేటర్ డేనియల్, కన్వీనర్ శ్రీధర్, ఆర్‌పీఐ పార్టీ నేషనల్ కన్వీనర్ శివనాగేశ్వరరావు అందజేశారు .ఈ సందర్భంగా కుర్రా సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఈ అవార్డు నాలో మరింత బాధ్యతను పెంచిందని, మరిన్ని సేవాకార్యక్రమాలు, హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్‌కు కృషి చేస్తానని తెలిపారు.

## బండ్లగూడలో అభివృద్ధి కుంటుపడింది : కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



ధాత్రి కాలనీలో రోడ్డును పరిశీలిస్తున్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

బండ్లగూడ,సెప్టెంబర్ 14 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటు పడిందని బీజేపీ రాజేంద్రనగర్ నియోజక వర్గం ఇన్‌చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధాత్రి కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు నిరుడు శేఖర్ తన సొంత ఖర్చులతో గుంతలు పడిన చోట రెడిమిక్స్‌తో మరమ్మతులు చేపట్టారు. ఈ మేరకు తోకల శ్రీనివాస్‌రెడ్డి శనివారం నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ప్రజా ప్రతినిధులు పార్టీలు మారడంలో చూపుతున్న శ్రద్ధను అభివృద్ధిపై చూపడంలేదన్నారు. ప్రజల ఇబ్బందులు పటించుకోకుండా ఇదిగో అదిగో అని ప్రజలను మభ్య పెడుతున్నరన్నారు. ధాత్రి కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు అన్నీ అస్తవ్యస్తంగా మారాయి. దీంతో స్థానికులు అనేక ఇబ్బందులకు గురైయ్యారన్నారు. కాలనీ వాసులు ఎదుర్కొన్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. నిండు గర్బిణితో పాటు ఇద్దరు చిన్నారులు ప్రమాదాలకు గురైయనుట్లు స్థానికులు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని ఇప్పటికైనా కాలనీల రోడ్లను అభివృద్ధి చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నిరుడు శేఖర్, బీజేఎంసీ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, సెక్రటరీ నరేశ్‌యాదవ్, పవన్‌సాయి, శివరాంరెడ్డి, భార్గవ్, ప్రణయ్, లక్షణ్, కిరణ్. ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక చలాన్లతో ఆటో కార్మికులు అవస్థలు



రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేస్తున్న ఆటో డ్రైవర్లు, సీఐటీయూ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 14 : ఆరాంఘర్ చౌరస్తాలోని ఆటో కార్మికుల అధిక చలాన్లను అరికట్టాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. ఆరాంఘర్ చౌరస్తాలోని అడ్డాపై ప్రజల కోసం వేచిఉన్న ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు చాలన్‌లు విధిస్తున్నారని అన్నారు. శనివారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐకి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించేందుకు వెళ్లగా వారు అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ సిబ్బందికి వినతిపత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, ఇమ్రాన్, వినోద్, లడ్డూ, జాఫర్, నర్సింగ్, రాజు, శ్రీను, రమేశ్, లక్ష్మణ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కమిటీని ఉపసంహరించుకోవాలి

● మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ

హిమాయత్‌నగర్, సెప్టెంబర్14: ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ శనివారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్గీకరణకు అనుకూలమైన వారితో కమిటీ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులాల గణన చేయాలన్నారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు మాటలు విని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సీఎం రేవంత్‌కు రాజకీయ సమాధిని కట్టడం ఖాయమని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళి తులను అణగదొక్కడానికి ప్రభుత్వం కుట్ర పన్నుంతుందని, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలన్నారు.


**IN THE COURT OF THE HONORABLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**OS.NO. 958 OF 2014**

**Between:**
M/s. The Bombay Burmah Trading Corporation Ltd., Rep. by its Authorized Officer: HL Kolhi, Sr. Project & Admn manager ...Petitioner/Plaintiff

AND

M/s. Europannelli Clean Rooms, Rep. by its Proprietor Mr. Vasudev Rao. ...Respondent/Defendant

As the Defendant knows that the above said Plaintiffs, Viz., M/s. The Bombay Burmah Trading Corporation Ltd., Rep. by its authorized Officer has filed suit No. 958/2014 before the Court of Honorable XVIII Senior Civil Judge, Hyderabad for recovery of an amount of Rs. 8,40,952.67 against the Defendant for the amount owed by the defendant on account of the supplies of material made. However, although the Defendant gave appearance and filed vakalath in the suit along with Written Statement but thereafter the Defendant has avoided the proceedings and has not been taking part in the proceedings.

Further, the Plaintiffs have filed two IAs No. 86/24 & 87/24 in Suit No. OS.No. 958/2014 seeking relief of setting aside the dismissal orders date 20-12-2022 and IA seeking relief of amendment respectively and the Honorable Court has directed notice in both the IAs and inspite of making several efforts to serve copies of the same on Defendants including an attempt to serve notices of the both the above IAs through an Advocate Commissioner appointed for the above purpose, did not bear any fruits as such on the directions of the Honorable Court the service of Notice in the above two is being now done through the present Newspaper publication as substituted service Order 5 Rule 20 of CPC.

Therefore, the Defendant above may hereby take note of the above two IAs and further it is brought to the notice that the Honorable Court has posted the matter for consideration of the above two IAs on 19-09-2024 and the Respondent/Defendant is hereby called upon to appear before this Honorable Court on above date and contest the same failing which the above IAs will be decided by the Honorable Court exparte.

By Order of Honorable XVIII
Senior Civil Judge at Hyderabad.
**DURGA PRASAD KOTAMRAJU,** Advocate
Counsel for Plaintiff
# 12-13-879/1, Hanuman Nagar, Tarnaka,
Secunderabad-500 017, **Cell: 9246547044.**